

## ట్రెడిషనల్ టచ్‌తో నభా నటేష్ గ్లామర్ ఎలివేషన్

టాలీవుడ్‌లో గ్లామర్ హీరోయిన్‌గా ప్రత్యేక గుర్తింపు పొందిన నభా నటేష్, తాజాగా తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మళ్లీ అందరి దృష్టిని ఆకర్షించారు. లైమ్ గ్రీన్ కలర్ లెహంగాలో తన అందాన్ని మిళితం చేస్తూ, నభా పంచుకున్న ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో ఆమె మోడ్రన్ ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిపోతోంది. ప్రత్యేకంగా డిజైన్ చేసిన బ్లౌజ్ డీటైల్స్, నభా యొక్క నడుము అందాలను హైలైట్ చేస్తూ, ఆమె స్టైలిష్ పోజులు అభిమానులను మంత్రముగ్ధులను చేశాయి. ఇక నభా నటేష్ సినీ ప్రయాణం విషయానికి వస్తే, కన్నడ చిత్రపరిశ్రమలో 'వజ్రకయ' సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఆమె, తెలుగులో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. ఈ సినిమాతో నభాకు క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. అనంతరం 'డిస్కో రాజా', 'అల్లుడు అదుర్స్' చిత్రాల్లో కనిపించినా, ఆ సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధించలేదు. గత కొంత కాలంగా గాయాల కారణంగా సినిమాలకు దూరంగా ఉన్న నభా, ఇప్పుడు తన గ్లామర్‌తో మళ్లీ లైమ్‌లైట్‌లోకి వస్తున్నారు. ప్రస్తుతం నభా పీరియాడిక్ చిత్రమైన 'స్వయంభూ'లో నిఖిల్ సరసన ప్రిన్సెస్ పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా నభాకు మరింత గుర్తింపు తెచ్చిపెట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే నభా, తన ఫ్యాషన్ స్టేట్మెంట్‌తో తరచుగా అభిమానులను అలరిస్తుంటారు. తాజా ఫోటోషూట్‌లో ఆమె వైవిధ్యమైన స్టైల్‌తో పాటుగా తన చార్మ్‌ని ప్రదర్శించారు. నభా నటేష్ పోస్ట్ చేసిన ఈ ఫోటోలపై అభిమానులు పాజిటివ్‌గా స్పందిస్తున్నారు. "నభా అందం వర్ణనాతీతం.. లెహంగా లుక్‌లో మరింత ట్రెడిషనల్ అండ్ స్టైలిష్ గా కనిపిస్తోంది" అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. మొత్తం మీద నభా నటేష్ తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌పైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న ఈ తరుణంలో, ఆమెకు వచ్చిన అవకాశాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.





## కేక పుట్టించేలా 'కిస్సిక్' పోజ్.. బన్నీ, శ్రీలీల అదుర్స్!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2 కోసమే ఇప్పుడు ఎక్కడ చూసినా మాట్లాడుకుంటున్నారు. రీసెంట్ గా బిహార్ లోని పట్నాలో జరిగిన ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కు వచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే.. సినిమాపై ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ అర్థమైపోతుంది. ఎప్పుడెప్పుడా అంటూ అంతా వెయిట్ చేసిన ట్రైలర్.. మూవీపై అంచనాలు భారీగా పెంచేసింది. ఇప్పుడు అందరి దృష్టి స్పెషల్ సాంగ్ పై పడింది. డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల, అల్లు అర్జున్ పోటీపడి మరీ డ్యాన్స్ కుమ్మేశారని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికే మేకర్స్ సాంగ్ షూటింగ్ కంప్లీట్ అయిందని అనౌన్స్ చేసి.. స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అందులో శ్రీలీల లుక్ గురించి చెప్పనక్కర్లేదు. ఒక్క పోస్టర్ తో సాంగ్ పై వేరే లెవెల్ హైప్ క్రియేట్ అయింది. ఇప్పుడు మరో కొత్త పోస్టర్ ను మేకర్స్ సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. డబుల్ ధమాకా అన్నట్లు బన్నీ, శ్రీలీల ఉన్న నయా పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. బన్నీ కాలిపై బెండ్ అవుతూ శ్రీలీల ఇచ్చిన పోజు అదిరిపోయిందని చెప్పాలి. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కిస్సిక్ పాటకు అందించిన ట్యూన్ డ్యాన్స్ ఫ్లోర్ పై నిప్పులు పుట్టించడం ఖాయమట! అదిరిపోయే అవుట్ ఫిట్స్ తో బన్నీ, శ్రీలీల ఉన్న కొత్త పోస్టర్.. ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. మూవీ లవర్స్ తో పాటు ఫ్యాన్స్ ను తెగ అట్రాక్ట్ చేస్తోంది. సాంగ్ పై మరిన్ని అంచనాలు క్రియేట్ చేస్తోంది. నెట్టింట ఫుల్ ట్రెండ్ అవుతోంది. అయితే కొత్త పోస్టర్ తో మేకర్స్ సాంగ్ అప్డేట్ ఇచ్చారు. కిస్సిక్ పాట రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు. ం

## సీరత్ కపూర్.. బికినీ లుక్కులో సెగలు పుట్టించేలా..

టాలీవుడ్‌లో గ్లామరస్ బ్యూటీగా క్రేజ్ అందుకున్న సీరత్ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తన మొదటి సినిమా రన్ రాజా రన్ తోనే ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ బ్యూటీ, ఇప్పటికీ గ్లామర్ ప్రెజెన్స్‌తో యువత హృదయాలను గెలుచుకుంటోంది. ఈ మధ్య ఆమె సోషల్ మీడియా పేజీలను చూడగానే అందం, స్టైల్, ఫ్యాషన్ సెన్స్ గురించే అభిమానులు మాట్లాడుకుంటున్నారు. అంతలా అమ్మడు గ్లామర్ తో హీటెక్కిస్తోంది. తాజాగా సీరత్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. బికినీ లో కూల్ లుక్‌లో కనిపించిన సీరత్, క్యూట్ స్మైల్‌తో అభిమానులను మంత్రముగ్ధులను చేసింది. ఆమె ఫ్యాషన్ స్టేట్‌మెంట్ మరియు క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఆమెను ప్రత్యేకంగా నిలిపాయి. సీరత్ తన సినీ ప్రస్థానాన్ని 2014లో ప్రారంభించి టైగర్, కృష్ణ అండ్ హిజ్ లీలా వంటి డిఫరెంట్ సినిమాలు చేసింది. అయితే ఆమె కెరీర్‌లో ఇప్పటి వరకు పెద్ద హిట్ లేకపోవడం ఆమెకు మైనస్ అయినప్పటికీ, తన గ్లామర్ మరియు డెడికేషన్‌తో ఫ్యాన్ బేస్‌ను పెంచుకుంటూ ముందుకు వెళ్తోంది. ఇటీవల భామాకలాపం 2, మనమే వంటి సినిమాల్లో నటించి, ఆమె నటనకు మంచి మార్కులు తెచ్చుకుంది. ఇక ఆమె అందం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌తో ఆమె హైలైట్ అవుతున్న పద్ధతి చూస్తే, గ్లామర్ అంటే ఏమిటో గుర్తు చేస్తోంది. ఆమె కళ్ళలో ఉండే ఆకర్షణ, స్మైల్‌లో కనిపించే చార్మ్ ఆమెను ప్రత్యేకంగా నిలబెడతాయి. రన్ రాజా రన్ లాంటి మూవీలో గ్లామర్‌తో ఆకట్టుకున్న ఈ యాక్ట్రెస్, ఇలాంటి ఫోటోషూట్ల ద్వారా తన ఇమేజ్‌ను ఇంకా బలపరుస్తోంది.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986